జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ఎమ్మెల్సీ కవిత ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్



**భువనగిరి,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన,భువనగిరి పట్టణ,అధ్యక్షులు ఏవి,కిరణ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాబోవు గ్రామ,పంచాయతీ మరియు మున్సిపల్,ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి వారిని గెలిపించాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమలయ్యే విధంగా,ఎక్కడికక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

## పాఠశాల సమయాలలో..
# ప్రచారం నిషేధం




- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి
- నియోజకవర్గ ప్రచారానికి ఆర్వో ద్వారా అనుమతులు
- 10న ప్రచురించిన ఓటరూ జాబితాప్రకారం 25797 మంది ఓటర్లు
- ఓట్ల లెక్కింపుకు 25 టేబుళ్ల ఏర్పాటు
- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి
- అభ్యర్థులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం
- ఏజెంట్ల నియామకంలో నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలి
- లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలి

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**
వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి సూచించారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని, అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని

వివరాలు 6లో..



## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**చింతలపాలెం ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :–** మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని చింతలపాలెం బిఆర్ఎస్ నాయకులు గురువారం కలిశారు. హుజూర్ నగర్ లోని ఒక వివాహ వేడుకలలో పాల్గొనటానికి వచ్చిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి కు చింతలపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు

వివరాలు 5లో..



**నిడమానూరు,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి)** :గుండెనిండా దాచుకున్న ఆకాశమంత ప్రేమను, మాటల్లో చెప్పలేని అనంతమైన భావాలను వెల్లడించే అపూర్వమైన ప్రేమికుల రోజు వచ్చేసింది. జాతి, కుల, మత, వర్గ, భాష, ప్రాంతీయ భేదాల్లేనిది.
–ఇలా మొద'లవ్'తుంది....
గుండెనిండా దాచుకున్న ఆకాశమంత ప్రేమను, మాటల్లో చెప్పలేని అనంతమైన భావాలను అదొక అందమైన లోకం. యువత హుషారుకు

- –ప్రేమికుల రోజు ఎలా వచ్చిందంటే..
- –సమాజాభ్యున్నతికి
- –ప్రేమా..?
- ఆకర్షణా..?

# నేడు ప్రేమికుల దినోత్సవం..

వివరాలు 8లో..

## సంతోషిమాత దేవాలయంలో మార్చి 3న నూతన జీవధ్వజం ప్రతిష్ట



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1నుండి మూడు వరకు మూడు రోజులపాటు నూతన జీవ ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు .గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి జీవధ్వజస్తంభ ప్రతిష్టా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995లో దేవాలయ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటుచేసిన ధ్వజస్తంభం కొన్ని కారణాల వల్ల భిన్నం అయినందున నూతనంగా భక్తుల సహాయ సహకారాలతోటి జీవ ధ్వజస్తంభం ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు. మార్చి 3 న జరిగే ఈ ప్రతిష్టా కార్యక్రమానికి శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీ అభినవోద్దండ విద్యా భారతి స్వామి వారి కరమలములచే ప్రతిష్టా కార్యక్రమం ఎంతో వైభవపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ పాలవరపు రామమూర్తి,కొత్త మల్లికార్జున్,పబ్బా ప్రకాశరావు,బెలిదే అశోక్,తాళ్లపల్లి రామయ్య బ్రాహ్మ0డ్ల పల్లి మనోహర్ గుప్తా,గోపారపు రాజు,బ్రాహ్మ0డ్లపల్లి దేవి దత్తు,బోనగిరి విజయకుమార్,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,యామ వెంకటేశ్వర్లు,దేవరశెట్టి సోమయ్య,ముదిరెడ్డి లింగారెడ్డి,చింతా వెంకన్న,మహంకాళి సోమయ్య,జగదీశ్వరి,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలు


**ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది**

**సిస్టర్ ఆఫ్ సెయింట్ ఆన్స్ గుంటూరు ప్రొవైన్షియల్ శౌరీలమ్మ**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని సిస్టర్ ఆఫ్ సెయింట్ ఆన్స్ గుంటూరు ప్రొవైన్షియల్ శౌరిలమ్మ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి పదవి విరమణ పొందిన ఏరువా స్లివా సిస్టర్ గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆన్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయురాలిగా విద్య అంతంత మాత్రం గానే ఉన్న ఆరోజుల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు విద్యా పురోగతికి సిస్టర్ ఏరువా స్లివా ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా సమాజానికి అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. అనంతరం శాలువా పూల బొకేలతో సిస్టర్ స్లివా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సిస్టర్ స్లీవ్ ఆ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు. అన్నదానం



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలో రామాపురం క్రాస్ రోడ్ వద్ద, సాయి మందిరంలో ఐత వెంకప్ప నాయుడు అనూష దంపతుల కుమారుడు కుషాల్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుశాల్ చౌదరి తల్లిదండ్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్క జాన్వీ చౌదరి, కంచర్ల లక్ష్మి, మహేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, రమాదేవి భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కాటన్నే చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల వెంకటేష్.**



**రామన్నపేట ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి.** చేనేత వృత్తిదారులు కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడిఓ సాయికుమార్, కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్ కోరారు. స్థానిక టెర్రి కాటన్ చేనేత సహకార సంఘంలో గురువారం చేనేత వృత్తిదారుల నుండి నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రారంభించారని, అర్హులైన ప్రతి నేతన్న దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 15 వరకు దరఖాస్తుల స్వీకరించి, మరసటి రోజు నుంచే క్షేత్రస్థాయికి వెళ్లి మొగ్గల పరిశీలన చేస్తామని వారు తెలిపారు. అర్హులైన వారినే గుర్తిస్తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో 11 వేల మంది నేతన్నలకు త్రిప్టఫండ్ వర్తించిందని, ప్రస్తుతం అందరి నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఇప్పటివరకు 6వేల మంది దరఖాస్తు చేశారన్నారు. నాలుగు వేల దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నామని వారు తెలిపారు. కార్మికుల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించడంతో పాటు వారికి సామాజిక భద్రత ఈ పథకాలు కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఈ శ్రవణ్, చేనేత సహకార సంఘం దొంత నాగరాజు, నేత వృత్తిదారులు సంగిశెట్టి నారాయణ, సత్యనారాయణ, దొంత శ్రీరాములు, అందే పాండరీ, సత్తయ్య, వనం అంబఋషి, ఈపూరి వెంకటేశం, మిర్యాల జానకి రాములు, రవ్వ నరసింహ, సంగిశెట్టి బాబు, రవ్వ చందు, తదితరులున్నారు.

# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్**

**తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు?**

**విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**




**మల్లేపల్లి, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ 6వ మహాసభ శ్రీ కాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది అని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని,విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 19,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం నూతన ఎస్. ఎఫ్. ఐ మండల కమిటీని అధ్యక్ష కార్యదర్శులు కే. నాతనియల్ నేర్లపల్లి జై చరణ్ తో పాటు 16 మందితో ఏకగ్రీవంగా కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్. ఐ సిద్దు విజయ్ శివసాయి మురళి త్రిష శైలేజా పూజ కొర్ర దేనిష్ శరత్ రాము నందిని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎం ఎస్ క్యూబిక్ మీటర్ కొలతలు రద్దు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్**

**మల్లేపల్లి,ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి):** మండల చిన్న అడిచర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆనందు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ కొలతలు తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ ఎం. ఎం. ఎస్(నేషనల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని వారు అన్నారు. గ్రామ ప్రాంతంలో సిగ్నల్ రాక డేటా సరిగా రాక పోవడం వల్ల ఆ రోజు వేతనాలు రాని పరిస్థితి ఉన్నది గ్రామీణ ఉపాధి కూలీలను గిరిజన ఇతర పేదలను పనికి దూరం చేసెడమే అవుతుందని,పనిచేయగలిగిన ప్రతి ఒక్కరికి పని చూపాలని చట్టం ఇచ్చిన మౌలిక అంశాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. పనిచేసే వాచర్లకు 300 రోజుల పని కల్పించాలని రెగ్యులర్గా వాచర్లకు పని కల్పించాలని, రోజుకూలి ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని క్యూబిక్ మీటర్ విధానం ఎన్. ఎం. ఎం. ఎస్ రద్దు చేయాలని సీనియర్ మెట్లను తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య కూలీలు సైదమ్మ కడారి నారయ్య కే లక్ష్మమ్మ ఊరే ఈదమ్మ పాల్గొన్నారు.



# ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి...!

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజాజ్యోతి ):** డిజిటల్ విద్యాబోధన కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఐ ఎఫ్ పి ( ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ) శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని బకల్ వాడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణితం సబ్జెక్టు నందు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ప్రారంభించగా రిసోర్స్ పర్సన్ లు గా కొర్ర కృష్ణకాంత్ నాయక్, తైలు శ్రీశైలం, సైదిరెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ స్థాయిలో విద్య బోధన అందించుటకు గాను ప్రతి పాఠశాలకు మూడు ఐ ఎఫ్ పి పరికరాలను అందించడం జరిగిందని వీటిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ అందించడం జరిగుతుందని ఈ శిక్షణలో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొవాలన్నారు. పాఠశాలకు అందించిన ఐఎఫ్పి లో సకల ఆప్షన్స్ ఉన్నాయని ఈ సాధనాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో కృష్ణ కాంత్ నాయక్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో టీఎం ఎఫ్ జిల్లా నాయకులు పండిత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, లోక్యా నాయక్, స్కైలాబ్, రామ్ రెడ్డి, అరుణ,జ్యోతి, పార్వతి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం అఖిలపక్షం రాస్తారోకో

**- రోడ్డుపై బైఠాయించిన అఖిలపక్షం నాయకులు**



**ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాక వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వాగు వద్ద గల రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఆలేరు కొలనుపాక మధ్యగల పెద్దవాగుపై వస్తున్న నీటితో ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, రోజు రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన హై లెవెల్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని, వేసవి కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వరద నీటితో వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. వర్షాకాలంలో ఈ వాగు ద్వారా పెద్ద ఎత్తున వరదల వస్తున్నాడంట కొలనుపాక గ్రామం జలదిగ్బంధనంలో ఉంటుందని, గ్రామానికి నీరందించే మిషన్ భగీరథ పైపు లైను పగిలిపోవడంతో తాగునీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే చెరుకు తీసుకొని పాత నల్లల బావి నుండి పైపు లైను ఏర్పాటు చేయాలని, ఫిల్టర్ ప్యాంటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారో ఒక నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మాసాపేట రాజు, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, మామిడాల సోమయ్య, గంగుల శ్రీనివాస్, నాయకులు మామిడాల బాల మల్లేశం, భోగ శ్రీనివాస్, మామిడాల భానుచందర్, మామిడాల ప్రవీణ్, రాజబోయిన కొండల్, భాషెట్టి రాజు, అంకం రాజు, ఎర్రబెల్లి ఐలయ్య ఉన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 20న మహాధర్నా

**- గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ నాయకులు**



**ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి ఆధ్వర్యంలో గురువారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మహా ధర్నా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని, రైతులు పండించిన వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వకుండా కేవలం సన్నాళ్లకు మాత్రమే ఇవ్వడం సరైంది కాదని అన్నారు. గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వ మాదిరిగానే నేటికి రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 20న పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నను విజయవంతం చేయాలని ప్రజలకు, రైతులకు, కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, కార్యదర్శి ఉక్కిరి సహదేవ్, ఏ ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య, ఉపాధ్యక్షుడు చీర బోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్, నాయకులు చీర బోయిన కమరయ్య, చింతకింది సత్యనారాయణ, వంగాల మధుసూదన్ రెడ్డి, బుడిగే లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం పబ్లిక్ హాలిడే గా ప్రకటించాలి

**- బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్**

**మల్లేపల్లి,ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):** మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 15 కోట్ల మంది ఒకే భాష మాట్లాడే జనాభా ఏదైనా ఉంటే అది కేవలం లంబాడి జనాభా మాత్రమే,కాబట్టి కేంద్ర ప్రభుత్వం దీని దృష్టిలో ఉంచుకొని బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతిని దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా గుర్తింపు ఇచ్చి సెలవుదినంగా ప్రకటించాలి అని కోరారు. అదేవిధంగా మల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న 26 గ్రామపంచాయతీలో ఉన్న లంబాడి సోదరులు ప్రతి ఒక్కరు 15వ తారీఖున బంజారా భవన్ దగ్గర చేస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాము. కాబట్టి ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నుంచి ఒకరు లేదా ఇద్దరు చొప్పున భారీ ఎత్తున వచ్చి ఈ సేవాలాల్ జయంతిని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్**



**ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మాటూరి జానమ్మ అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు కడుతున్న ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు, పేదలకు రేషన్ కార్డులు అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో తమ పార్టీ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందే వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు తెడ్డు ఆంజనేయులు, రవి, రాజు, పోతు ప్రవీణ్, గీరబోయిన స్వామి, బొడ్డు ఆంజనేయులు, సరళ, చింతల నీలమ్మ తైతాలు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాలుని గరుడ సేవ



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోపలాయపల్లి గుట్టపై శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గరుడ సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, నల్లగొండ దేవాదాయ ధర్మ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంత చేశారు.

# మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతా.**

**- ఎమ్మెల్సీ అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు**



**నల్గొండ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి బరిలో ఉన్న ప్రజావాణి పార్టీ అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు గురువారం నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ... ఏపీ ఆర్ జె సి రిటైర్డ్ ఆధ్యాపకుడిగా ఉపాధ్యాయుల సమస్యలు నాకు తెలుసు అని ఆ సమస్యలను పరిష్కరించడంలో నేను ముందుంటానని ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం నేను మీ అందు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నల్లగొండ ఖమ్మం వరంగల్ లోమా స్టూడెంట్స్, టీచర్స్ ఉన్నారని వారి మద్దతు మాకు ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ధన బలం ఉన్నవారిని కాదని సమస్యలపై పోరాడి పరిష్కరించే నాకు మీ యొక్క మద్దతు తెలుపుతూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు రెండో నెంబర్ పై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రంగ రాజన్ ను పరామర్శించిన చెరువుగట్టు ప్రదాన అర్చకులు రామలింగేశ్వర శర్మ



**నార్కట్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి):** చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను చెరువుగట్టు దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ గురువారం పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, శర్మ పై దాడిని ఖండిస్తూ, ఇది హిందూ ధర్మ పై జరిగిన దాడి చేసిన నిందితులను కఠిన చర్యలు విధించాలని కోరుతూ, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర శివ జ్ఞానపీఠం ధర్మాధికారి జయ్యారపు రామకృష్ణ, కోశాధికారి నందనం హరికృష్ణ, నడింపల్లి లింగస్వామి, మర్రి హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి తిరుపతమ్మ జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు





**పెన్ పహాడ్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రభ బండ్ల ఊరేగింపు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తి పాటలకు కోలాట బృందం ప్రభ బండ్లకు ముందు నడుస్తూ కోలాట నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ ఘట్టం సాయంకాలం నిర్వహించడంతో విద్యుత్ దీపాల వెలుగులలో చూపరులకు ఎంతో కనువిందు చేసింది. ఈ ప్రభ బండ్ల ఊరేగింపును చూడటానికి గ్రామ ప్రజలే కాకుండ పరిసర ప్రాంత ప్రజలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్%ఎ%గాంధీ, మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరకు రాష్ట్ర నలు దిశల నుండి భక్తులు విచ్చేస్తారని, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులు ఈ జాతరకు కచ్చితంగా వస్తారని తెలిపారు. భక్తులకు తగ్గట్టుగా తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ప్రారంభమని, సాయంత్రం 6 గంటలకు తంగళ్ళ గూడెంలో అమ్మవారు ఊరేగింపు నిర్వహిస్తామని, రాత్రి 8:00 గంటలకు రవి మెలోడీస్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ జాతర మహోత్సవంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, తంగెళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలమంచయ్య బిజీగ గోపి ,జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ చాంద్, మునగవేటి వెంకటేష్, చేరాల బ్రహ్మాచారి, కొండమీది గోపి, పందుల నాగరాజు, దేవవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేవాలయ పూజారి బాదరబోయిన గోపయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మనది మంగళవారం.. మందిది సోమవారమా కేసీఆర్

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతున్న తండ్రి కొడుకులు కేసీఆర్, కేటీఆర్ లు మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుల పైన కేసీఆర్, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే తలసానిని మంత్రిగా చేసినప్పుడు కేసీఆర్ ను కేటీఆర్ ఎందుకు నిలదీయ లేదని, గతంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నప్పుడు కేటీఆర్ కు ఈ వాస్తవాలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. 2019లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఎటు పోయిందో కెసిఆర్, కేటీఆర్ లు చెప్పాలన్నారు. అధికార మదంతో ప్రతిపక్ష హొదా సైతం లేకుండా అప్పటి శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్కకు అన్యాయం చేయడం ఎవరూ



మర్చిపోలేదని గుర్తు చేశారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ కనీసం శాసనసభలో దళితున్ని శాసనసభ పక్షనేతగా కూడా చూడలేక పోయారని ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపులపై నేడు వేదాలు వల్లిస్తుండడం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని అన్నారు. ప్రతిపక్షం ఒక బాధ్యతాయుతంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాంటి ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే విధంగా కేసీఆర్, కేటీఆర్ లు గతంలో వ్యవహరించిన తీరును అందరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. ఆనాడు ఇలాంటి క్షమించరాని పొరపాట్లు చేయకపోయి ఉంటే ఈనాడు కేసీఆర్ పార్టీకి కూడా ఈ గతి పట్టేది కాదని అన్నారు. రాజకీయాల్లో ఎల్లప్పుడు విలువలు పాటించాలని గుర్తు చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అసలు ఉండకూడదని ఒక దుర్మార్గమైన బుద్ధితో ఆనాడు కేసీఆర్ టిడిపి ఎమ్మెల్యేలను తన పార్టీలో కలుపుకొని రాజకీయాల్లో దుర్మార్గమైన పద్ధతులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తాను చేసిన దుర్మార్గాలే నేడు వెంటాడుతుంటే ఇప్పుడు పెడ బొబ్బలు పెట్టడం కేసీఆర్ కు తగదని హితవు పలికారు. మనకు ఓ న్యాయం మందికి మరో న్యాయం ఉండకూడదని అందరికీ ఒకే న్యాయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమాజంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా అప్రజాస్వామిక చర్యలకు పాల్పడితే వారు తిరిగి వాటి ఫలితాలను భవిష్యత్తులో అనుభవించక తప్పదని కొల్లు హెచ్చరించారు.

# నూతన వధూ -వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు

**హాలియాఫిబ్రవరి13(ప్రజా జ్యోతి)** హాలియా పట్టణం వజ్రతేజ రైస్ మిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ – అనూహ్య వివాహ వేడుక మహోత్సవంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గురువారం పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కోటి రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కుమార్,నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి గాదరి కిషోర్ కుమార్,రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి,రెగట్టే మల్లికార్జున్,సాదం సంపత్ కుమార్,జిల్లా నాయకులు మందడి సైదిరెడ్డి,పిడిగం నాగయ్య, కామెర్ల జానయ్య,నల్గొండ సుధాకర్,వడ్డే సతీష్ రెడ్డి,సురబి రాంబాబు, చాపల సైదులు,మురళి, పొదిల్ల



శ్రీను,పామోజు వెంకటా చారి, కారంపూడి రాజు,బొమ్మి శెట్టి ఆంజనేయులు తదితర నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మైక్ సెట్లు, ప్రింటర్ల పంపిణీ

## - వసతులతో కూడిన విద్యే లక్ష్యం : నరేష్, సాయికుమార్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యనందించడమే దాస్ సేవ సమితి లక్ష్యమని దాస్ సేవ సమితి పర్యవేక్షకులు నరేష్, సాయికుమార్ లు అన్నారు. గురువారం చౌటుప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు అహుజా మైక్ సెట్, ప్రింటర్లను చౌటుప్పల్ మండల దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా దాస్ సేవ సమితి పర్యవేక్షకులు నరేష్, సాయికుమార్ మాట్లాడుతూ... చౌటుప్పల్ మండలం లోని 25 ప్రభుత్వ పాఠశాలల్లో 16 అహూజా మైక్ సెట్లు మరియు లేజర్ పంపిణీ చేసినట్లు తెలిపారువిద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పిస్తున్న దాస్ సేవా సంస్థను లింగోజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ బండి అనిల్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ. గురువారావు, ఎంఎన్ఓ నరసింహం రావు, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




# శతాధిక వృద్ధుని మృతి



**గరిడేపల్లి,ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన తాటికొండ వెంకటయ్య(101) తన స్వగ్రామంలో గురువారం మృతి చెందాడు. 1924 లో జన్మించారు. ఆయనకు ముగ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు మనువలు మునిమనువలు ఉన్నారు. వెంకటయ్య మంచి వ్యాపార వేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. పొనుగోడు ఒక తరం వృద్ధులందరూ ఎప్పుడో మృతి చెందగా ఈ రోజు వెంకటయ్య మృతితో నాటి తరానికి చెందిన వృద్ధులెవ్వరూ గ్రామంలో లేనట్టు గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యులు అంత్యక్రియలు చేపట్టారు.

# కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసిన డి.ఎస్.పి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్లియో స్పోర్ట్స్ అరేనా స్టేడియంలో గురువారం కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేత టీములకు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు బహుమతులు అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలకు మేరకు మిషన్ పరివర్తన్ – యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతిని మిర్యాలగూడ టీం గెలుపొందగా, రన్నర్ అప్ గా పెద్దవురా టీం రెండవ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే క్రీడా స్ఫూర్తితో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐలు పి. నాగార్జున, కె.వీరబాబు, జనార్ధన్,ఎస్సైలు పి.లోకేష్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, హరీష్ రెడ్డి, గోపాల్ రావు, చల్లా శ్రీనివాస్ యాదవ్, రాంబాబు, శ్రీనివాస్,పిడి లు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం,శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను అందజేయాలి

## వేతనాలను అందించాలని అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్న కార్మికులు



**ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** మూడు, నాలుగు నెలలకు సంబంధించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గణపతి రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులను కలుసుకున్న వారు వారి సమస్యలను తెలుసుకుని నాలుగు నెలల వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి దసరా పండుగకు సబ్బులు, దుస్తులు, పాదరక్షలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ నుండి పడిపోయి మరణించిన పలు కారణాలతో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు రూ. 10 లక్షల రూపాయలు, వారి కుటుంబానికి ఉపాధి కల్పించాలని, ప్రమాదంలో అండవైకల్యం పొందిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తూ ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకుడు రమేష్, గ్రామపంచాయతీ కార్మికులు నాగరాజు, శ్రీకాంత్, ప్రమీల, సురేష్, నరసయ్య తదితరులున్నారు.

# ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు 14న పరిష్కారం

## - ఎంపీడీఓ శేషగిరి శర్మ



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 13, ( ప్రజాజ్యోతి ): -** ఎంపీటీసీ జెడ్పిటిసి- 2025 ఎన్నికలు నిర్వహించుట కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, ఓటరు తుది జాబితా పైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14వరకు తీసుకోబడుననీ, అదే రోజు స్వీకరించిన అభ్యంతరాలు, సలహా సూచనలు పరిష్కరించ బడుతాయని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. గురువారం మండల స్థాయి జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అధ్యక్షులతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలున్నాయని అందులో 27,488 మంది పురుషులు, 28,467 మంది మహిళలు , 7 ఇతరులు మొత్తం 55,962 మంది ఓటర్లు నమోదు అయ్యారన్నారు. మిర్యాలగూడ మండలంలో మొత్తం 99 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు . 2019- ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు 104 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. ప్రస్తుతం ఒక పోలింగ్ కేంద్రంలో 750 ఓట్ల వరకు ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా వెంకటాద్రి పాలెం- 1లో 2, వెంకటాద్రిపాలెం- 2లో 3, తుంగపహాడు 3, కొత్తగూడెం 2, హట్య తండా 1, బాదలాపురం 1, జేత్యతాండ 1 చొప్పున ఏర్పాటుచేసి ఏడు పోలింగ్ కేంద్రాలు అదే గ్రామంలోని ఇతర పోలింగ్ కేంద్రాలలో కలిపామన్నారు. జంకుతాండ యందు ఓటర్ల సంఖ్య పెరిగినందున రెండు పోలింగ్ కేంద్రములు అదనంగా ఏర్పాటు చేశామన్నారు. 400 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 8,401 నుండి 500 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 18, 501 నుండి 750 ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు 73, మొత్తం 99 ఏర్పాటు చేశామన్నారు. 2025 ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ఇంతవరకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. బసవయ్యగౌడ్, సిపిఎం మండల కార్యదర్శి ఎం. రవినాయక్, ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు వస్కుల మట్టయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# తిరు వెంకట కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**హాలియా,ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** అనుముల మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వజ్ర తేజ రైస్ మిల్ చైర్మన్ చిట్టి ప్రోలు యాదగిరి కుమారుడు హేమంత్ అనూహ్యల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,తెలంగాణ అసోసియేషన్ హైకోర్టు అడ్వకేట్ హారూన్ అంజాద్,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, అనుముల యాదయ్య,గడిదె శ్రీను, మెండె ఏడుకొండలు,గండు యాదయ్య,గండికోట సతీష్,కోట్ల ఉపేందర్,అనుముల రాధమ్మ,గండు వెంకటేశం, మిట్టపల్లి శ్రీనివాస్,తిక్కన పోయిన వెంకన్న యాదవ్, సైదయ్య,రమేష్ చారి,నాగార్జున రెడ్డి,సురేష్ , నేనావత్ భీమ్లా నాయక్,రామగిరి మల్లేష్,గండికోట చిన్న వెంకులు, షేక్ ముస్తాఫ,అబ్దుల్ కరీం,నితిన్, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,మారేపల్లి గ్రామస్తులు తదితరులు

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మార్చి 8 తర్వాత ప్రొసీడింగ్ తహసిల్దార్ శ్రీనివాస్ హామీ



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు మార్చి 8 తర్వాత ప్రొసీడింగ్స్ ఇస్తామని నల్గొండ తాసిల్దార్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి సుమారు రెండు వందల కుటుంబాలు గృహప్రవేశాలు చేయడానికి వెళ్లారు. ఆ సందర్భంలో పోలీసుల తో కలిసి నల్గొండ తాసిల్దార్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గరికి వచ్చి లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు. మార్చి 8 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేకపోతుందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితమే లాటరీ ద్వారా ఎంపిక చేసినందున ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీనం చేస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

**మార్చి 10న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా...**

గతంలో ఆర్డిఓ లాటరీ ద్వారా ఎంపికైన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎలాంటి మౌలిక సదుపాయాల కోసం పనులు చేపట్టకుండా అలాగే వదిలేయడంతో ఈ రోజు లబ్ధిదారులు ఇల్లు కిరాయిలు కట్టుకోలేక ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉండడానికి కోసం వచ్చారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాస్ ఇచ్చిన హామీ మేరకు మార్చి 8 నాటికి ప్రొసీడింగ్స్ ఇవ్వని ఎడల మార్చి 10న తాసిల్దార్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో సహా ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య హాజరై సంఘీభావం ప్రకటించారు. పేదల కు ఇల్లు దక్కే వరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, జహంగీర్, ఇలియాస్, నగీన, లక్ష్మి, శిల్ప, ప్రభాకర్, రాణమ్మ, పూల నాగయ్య, పావని, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే బీసీల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పు

## - టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్



**నాంపల్లి,ఫిబ్రవరి,13(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ తోనే బీసీల జీవితాల్లో గుణాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పు చేకూరుతుందని టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో పాల్గొనని వారికి మరొక్కసారి అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం గొప్పదన్నారు. సర్వే లో పాల్గొనని 3. 1 శాతం వివరాల నమోదు కోసం మరో విడత సర్వే ఈ నెల 16 నుండి 28 వరకూ నిర్వహించి స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయానికి చట్టబద్ధత చేకూర్చాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అన్నారు. అసెంబ్లీ లో బీసీ బిల్లు అమేదించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయం గొప్పదని ఇది దశాబ్ధాల బీసీ ఉద్యమాలకు, పోరాటాలకు దక్కిన గౌరవమన్నారు. బీసీ ల సామజిక, ఆర్థిక, రాజకీయ, గుణాత్మక, విప్లవాత్మక మార్పులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఆ వర్గాల ప్రతినిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కేబినెట్ మంత్రులకు, ఎంఎల్ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రక్రియలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి ప్రతి బీసీ బిడ్డ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.


# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి
- కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి చేరిక
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం జైకేసారం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్టియు ఢిల్లీ మాధవ రెడ్డిలు హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు అసంతృత్తో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని ఆరోపించారు. అంతకు ముందు పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకులను కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆల్మస్ పేట కృష్ణ, సీనియర్ నాయకులు కోర్పురి లింగయ్య, డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం, బోదాసు వెంకటయ్య, నీల శేఖర్, గంగదేవి రమేష్, లింగస్వామి, శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు, కట్ట రంగనాథ్, కోర్పూరి గణేష్, దొడ్డి గణేష్, సందీప్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల ఆశీర్వాదం



**రామన్నపేట,ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి)** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల లింగయ్య కుమారుని వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి, వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చింతలపాలెం ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) : -** మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని చింతలపాలెం బిఆర్ఎస్ నాయకులు గురువారం కలిశారు. హుజూర్ నగర్ లోని ఒక వివాహ వేడుకలలో పాల్గొనటానికి వచ్చిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి కు చింతలపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు ఈనెల 18 తర్వాత చింతలపాలెం మండలం కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు, అభిమానుల సమావేశం ఏర్పాటు చేస్తామని, పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూ -వరులను ఆశీర్వదించిన మాజీ సీఎల్పీ నేత ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**హాలియా ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)** హాలియా పట్టణం వజ్రతేజ రైస్ మిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ – అనూహ్య వివాహ వేడుక మహోత్సవంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గురువారం వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు సుంకరి మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రారెడ్డి, మలిగి రెడ్డి లింగారెడ్డి, రావుల బిక్షం, మేడేపల్లి మోహన్ రావు, ఉన్నం సత్యనారాయణ, మైనార్టి సెల్ అధ్యక్షుడు మజహర్ మొయినుద్దీన్, కోటా నాగిరెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

## ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం

**- ఎంపీఓ ప్రేమలత**



**అడ్డగూడూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాల జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ల డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ కి సంబందించి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో , ఎంపీవో ప్రేమలత, వివిధ పార్టీలకు చెందిన ,ఆఫీసు సిబ్బంది రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన పంతం కృష్ణ కవితతో పంతం కృష్ణ



**ఆలేరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మాజీ ఆర్టిఏ సభ్యుడు, బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు పంతం కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఆలేరు పట్టణంలోని బైపాస్ రోడ్డులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి లు కలుసుకోగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని, పార్టీ వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఇస్తుందని అన్నారు.

## పాఠశాల సమయాలలో..

# ప్రచారం చేయడం నిషేధం




**అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి**
**నియోజకవర్గ ప్రచారానికి ఆర్వో ద్వారా అనుమతులు**
**10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం 25797 మంది ఓటర్లు**
**ఓట్ల లెక్కింపుకు 25 టేబుళ్ల ఏర్పాటు**
**ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అభ్యర్థులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం**
**ఏజెంట్ల నియామకంలో నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలి**
**లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలి**
**- ఎస్పి శరత్ చంద్ర పవర్**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి సూచించారు. నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని, అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలను ఆమె అభ్యర్థులకు తెలియజేస్తూ 25797 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఆర్జాల భావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్ తో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే కాన్వాసింగ్ వెహికల్స్ కు సైతం ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లను నియామకంలో ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలని అన్నారు. అభ్యర్థుల వద్ద ఎలాంటి లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్ల కు అనుమతి ఉంటుందని ,కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘాలో భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజాప్రతినిధ్య చట్టం 127 ప్రకారం ప్రచురించే కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు ,అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులపై వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తూ.చా తప్పకుండా పాటించాలని, లేనట్లయితే ఎన్నికల నియమావళిని ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్ ను ఒక టేబుల్ కు నియమించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు. **నామినేషన్లను ఉపసంహరించుకున్న ముగ్గురు అభ్యర్థులు...** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ లో భాగంగా గురువారం 3 అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారు. వారిలో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగిరెడ్డి కోటిరెడ్డి, బండ నాగరాజు ఉన్నారు.

## ఘనంగా భూనీల సమేత శ్రీ రంగనాయక స్వామి రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామంలో భూనీల సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా గురువారం రోజున రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి, చక్ర స్నానం, స్వామివారి ఊరేగింపు, ఆశీర్వచనం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట బాలమని సుదర్శన్, మాజీ ఎంపిటిసి చిలక బుచ్చయ్య, దేవాలయం కమిటీ చైర్మన్ జడల అంజయ్య, వైస్ చైర్మన్ చేగూరి ప్రభాకర్, ధర్మకర్తలు చెన్న బత్తిని భూషణ్, గుర్రాల శంకరయ్య, ఏనుగు కొండల్ రెడ్డి, పల్లా విష్ణువర్ధన్ రెడ్డి, పెద్ద బోయిన రామకృష్ణ, కందాల గణేష్, మరి పాల యాదయ్య, సంగెం గణేష్, మోటే బాలు, పంతంగి భానుప్రకాశ్ చారి, వర్కాల భానుచందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జడల శివ, అర్చకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ జీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** మండలంలోని పెద్దగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ. 10 లక్షల ఎన్ఆర్ జీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకీరు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పక్కీరు నర్సి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అరుణ, నాయకులు కందాడి యాది రెడ్డి, గట్టు రాంరెడ్డి, మన్నే ప్రభాకర్ రెడ్డి, కాసుల మల్లేష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలపై సంగటితమై పోరాటం చెయ్యాలి



**సహకార భారతి కార్మికులు ఆల్ ఇండియా అధ్యక్షులు అనంతకుమార్ మిషరా**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** చేనేత సమస్యలపై సంగటితమై పోరాటం చెయ్యాలని సహకార భారతి కార్మికులు ఆల్ ఇండియా అధ్యక్షులు అనంతకుమార్ మిషరా అన్నారు. పట్టణ కేంద్రంలో బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవ లింగం ఆధ్వర్యంలో సహకర్ భారతి ఆల్ ఇండియా చేనేత విభాగం నేతృత్వంలో చేనేత సమస్యలపై అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార భారతి కార్మికులు ఆల్ ఇండియా అధ్యక్షులు అనంతకుమార్ మిషరా పాల్గొని చేనేతలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు యాదగరి అసెంబ్లీ కన్వీనర్ చిక్కుకృష్ణ బీజేపీ పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు అంకం పాండు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్ మాజీ సర్పంచ్ నోముల గణేష్ ఏల బిక్షపతి రుద్ర శ్రీశైలం రుద్ర చెన్నకేశవులు కడవేరు శేఖర్ ఏలే శ్రీనివాస్ గొలనుకొండ ప్రభాకర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# రాచకొండ పిసి తండాలో ఆంజనేయ స్వామి జాతర

## పూజలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

## క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి







**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) :** రెండు రోజులపాటు జరిగిన రాచకొండ గుట్టల్లో ఉన్న పీసీ తండా లోని ఆంజనేయస్వామి దేవాలయ జాతరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 12 13 తేదీలలో ఆంజనేయ స్వామి దేవాలయ ఉత్సవాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పీసీ తండాలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాం ు. ఉత్సవాల సందర్భంగా గిరిజన యువకులు కబట్టి, వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తారు. క్రీడాకారులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి టీ షర్టులను పంపిణీ చేసి అభినందించారు. గిరిజనులకు ఆంజనేయ స్వామి అన్ని విధాలుగా అండగా ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పీసీ తండాకు చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు మెగావత్ లక్ష్మణ్ నాయక్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, యువకులు, భక్తులు, పాల్గొన్నారు.

# కోర్టు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

## ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియోద్దీన్



**నల్గొండ, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)** కోర్టు ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఏఐ ఎంఐఎం జాతీయ అధ్యక్షులు సూచన మేరకు ఏఐఎంఐఎం జిల్లా, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ఏఐ ఎంఐఎం జిల్లా అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ రజియోథీన్ తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ కోర్టులలో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడిందని పేర్కొన్నారు. ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఎలా శిక్షణ పొందాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికోసం జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ప్రాసెసర్, సిస్టం అనాలసిస్ తదితర ఉద్యోగాలకు జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ఎక్స్పర్ట్ శిక్షకులతో ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం వచ్చే శని, ఆదివారాలలో వారిని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉచిత కోచింగ్ అన్ని వర్గాల అభ్యర్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఉచిత కోచింగ్ ను సూచించిన వారంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీఎస్ భవనంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9014 262288 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఇండియన్ రెక్టర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలసదనం మరియు రేస్ చిల్లన్ హెూమ్ లో దుప్పట్లు పంపిణి

**భువనగిరి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి )**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాలసదనం మరియు గ్రేస్ చిల్డ్రన్ హెూమ్ లో పిల్లలకు,దుప్పట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అనాథలకు, విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవా గుణం కలిగి ఉండాలని కోరారు.రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటు అందిస్తుందని వారు తెలియజేశారు.సిపిఆర్ అవగాహన సదస్సులు , రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు,అన్ని విధాల సహాయా సహకారాలు అందిస్తున్న రెడ్ క్రాస్ సంస్థ లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని సొసైటీకి వెన్ను తేవాలని కోరారు. విద్యార్థులు అంకితభావంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారు కోరారు. దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,చంద్రశేఖర్,జంపాల అంజయ్య ,బండారు జయశ్రీ వి,భాస్కర్ రెడ్డి, రవీందర్ సుజావుద్దీన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



**అనంతగిరి పిబ్రవరి 13( ప్రజా జ్యోతి)** ఖానాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు,తాడిచెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందిన పోలంపల్లి వీరయ్య మృతదేహాన్ని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోదాడ ప్రభుత్వ హాస్పటల్లో సందర్శించి మృతునికి సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఉదయం రోజువారీగా తాటి చెట్లు ఎక్కుటకు వెళ్లి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి క్రింద పడి తలకు బలమైన గాయాలు కాగా అక్కడికి అక్కడే వీరయ్య మృతి చెందడం బాధాకరం అన్నారు. జీవనోపాధి కొరకు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూన్న కడు పేద కుటుంబమైన వీరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని బిసి కార్పొరేషన్ నుండి దహన ఖర్చులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని , ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వము తక్షణ సహాయము 10 లక్షలు ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కుటుంబనికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు జెర్రిపోతుల నాగేశ్వరావు, కాసాని రాముడు, గాద వెంకన్న ,ఉయ్యాల వెంకటయ్య, వెలుగూరి భాస్కర్ ,జెర్రిపోతుల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడి ఆచూకీ తెలిస్తే పోలీసు స్టేషన్ లో తెలపాలి...

## -టూ టౌన్ సి ఐ పి.నాగార్జున

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13, ( ప్రజాజ్యోతి ):** – గత కొన్ని సంవత్సరాలుగా మిర్యాలగూడ టూ టౌన్ లో క్రైమ్ నెంబర్ 69/2012, సెక్షన్ కింద 454, 380 ఐపిసి కేసులో నిందితుడైన గ్రంధి రవికుమార్ (26) లారీ క్లీనర్ మిర్యాలగూడ పట్టణం లోని సీతారాంపురంలో ఉండేవాడని టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అతని యొక్క ఎటువంటి ఆచూకీ తెలియడం లేదన్నారు. అతనికి సంబంధించిన వారు గానీ, అతనికి సంబంధించిన ఆస్తులు గాని ఏమైనా ఉన్నట్లయితే, అతను ఎవరికైనా కనిపించినట్లయితే పోలీసులకు తెలపాలని కోరారు.

# దివ్యాంగుడికి 25 వేల ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నేత దోనూరు జైపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పెన్షన్ రాక ఎదురుచూస్తున్న దివ్యాంగుడు నీ చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు జై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దోనూరు జయపాల్ రెడ్డి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామపంచాయతీ మండలం సాయిగోనిబాయి గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి ప్రమాదవశాత్తు ఒక కాలును కోల్పోయాడు. దివ్యాంగుడిగా మారిన యాదిరెడ్డి ప్రభుత్వ పెన్షన్ కోసం అనేక పర్యాయాలు కార్యాలయాల చుట్టూ తిరిగి వేసారి పోయాడు. తనకు పెన్షన్ ఇప్పించాలని కలిసిన నాయకులను కోరుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు దోనూరు జైపాల్ రెడ్డి గురువారం యాదిరెడ్డి ఇంటికి వెళ్లి తన ట్రస్టు ద్వారా 25 వేల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వికలాంగ పెన్షన్ ఇప్పించడానికి హామీ ఇచ్చినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామస్వామి శివానందరెడ్డి కాంగ్రెస్ నాయకులు మన్నే నర్సింహారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సెంటర్ అక్రమ వసూళ్లపై వ్యవసాయ శాఖ అధికారి విచారణ



**వలిగొండ,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ విద్యా ఆన్లైన్ సెంటర్ లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆన్లైన్ దరఖాస్తులకు వెళ్లిన రైతుల నుండి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుని పై సిపిఎం ఇచ్చిన ఫిర్యాదుతో మండల వ్యవసాయ శాఖ అధికారి అంజనీ దేవి ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారుల బృందం ఈరోజు ఆన్లైన్ సెంటర్ లో విచారణ నిర్వహించి అతడు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలడంతో సిఎస్సి జిల్లా బ్రాంచ్ మేనేజర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి ప్రభుత్వం తరపున సహాయం అందించాలి





**మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి** మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య మరియు సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల తో కలిసి తెలంగాణ ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ను తెలంగాణ నటకొత్సవాల గురించి వివరించి దరఖాస్తు చేసుకున్నారు. నాటకరంగానికి ప్రభుత్వం తరపున చేయాల్సిన సహాయ సహకారాల గురించి విన్నవించారు. నాటక రంగానికి సంబంధించిన సమస్యలను సానుకూలంగా స్పందించారు. ముందుగా నాటకోత్సవాలు నిర్వహించడానికి అంగీకరించారు. చైర్మన్ ని ప్రపోజల్స్ పంపమన్నారు. పిదప యష్డిసి పెండింగ్ అమౌంట్ గురించి అప్లికేషన్ ఇచ్చాము. వెంటనే దాని పై చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. అమౌంట్ పెంచాలని కోరాము. భవిష్యత్ లో థియేటర్ అవార్డ్స్ నిర్వహించడానికి కూడా అంగీకరించారు. అన్నివిధాలా సానుకూలంగా స్పందించి సహకరిస్తానని మాట ఇచ్చిన ఉపముఖ్యమంత్రి కి ధన్యవాదములతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. అలాగే అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల కి ప్రత్యేక ధన్యవాదములుెలుపుకుంటున్నాము. కళాకారులం దరికీ శుభాకాంక్షలతో త్వరలో నాటాకోత్సవాల ప్రకటన వస్తుందని తెలుపుకుంటూ కళాభినందనలు. తడకమళ్ళ రాంచందర్ రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆకుల సదానందం, అధ్యక్షుడు సాధు శ్యాంప్రసాద్, కార్యదర్శి తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ గుంటి పిచ్చయ్య తెలిపారు .

## పిల్లలు భవిష్యత్తును మంచి మార్గాలు ఎంచుకోవాలి

### సిఎస్ఏ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఉడుమల శౌరిలు




**మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలోని సెంట్ ఆన్స్ పాఠశాల 17వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎస్ఎ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఉడుమల శౌరీలు పాల్గొని మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తును మంచి రంగంగా మార్చుకోవాలని ఈ పాఠశాల ఉపాధ్యాయులు అందిస్తున్న విద్య దానితో బాటు అన్ని రంగాలలో తరిఫీదునిస్తూ ముందుకు తీసుకెళుతున్నారని తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ పాఠశాలలో విద్య తో పాటు ఆటపాటలలో సామాజిక సేవ లలో ప్రావీణ్యం పొందేలా వారిని తయారు చేస్తున్నారని మనసును ఉత్తేజ పరిసే కార్యక్రమాలు అమ్మలగా వారిని అక్కున చేర్చుకుని పిల్లలకు నాణ్యమైన విద్యా భోధన అందిస్తున్నారని ఈ అవకాశాలు ఏ పాఠశాలలో దొరకవని పిల్లలను విధిగా తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చబడతారని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ వెంకటాచారి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎస్కే మౌలానా ఫాదర్ మార్టిన్ పసల మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రూబీ ప్రిన్సిపాల్ సిస్టర్ బి సుజాత టీచర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నేడు ప్రేమికుల దినోత్సవం..



## -ప్రేమికుల రోజు ఎలా వచ్చిందంటే.. -సమాజాభ్యున్నతికి -ప్రేమా..? ఆకర్షణా..?

**నిడమానూరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** గుండెనిండా దాచుకున్న ఆకాశమంత ప్రేమను, మాటల్లో చెప్పలేని అనంతమైన భావాలను వెల్లడించే అపూర్వమైన ప్రేమికుల రోజు వచ్చేసింది. జాతి, కుల, మత, వర్గ, భాష, ప్రాంతీయ భేదాల్లేనిది.

**-ఇలా మొద'లవ్'తుంది....**

గుండెనిండా దాచుకున్న ఆకాశమంత ప్రేమను, మాటల్లో చెప్పలేని అనంతమైన భావాలను
అదొక అందమైన లోకం. యువత హుషారుకు హద్దులుండవు. కవ్వింతలకు కళ్ళాలుండవ్. శృతిలేని పాటలు.. శతకోటి ఆటలు. ఒకరికొకరు ఇచ్చుకునే గ్రీటింగ్స్, వాటిలో చిలిపి కవితలు, ప్రేమ రాతలు.. కాలేజీల్లో, పార్కుల్లో, మాల్స్‌లో అంతటా వారే. అరె! ఏంటి ఈ ప్రత్యేకత అంటే? మరి ప్రత్యేకతే. ఫిబ్రవరి 14న 'ప్రేమికుల రోజు'. అదే వారి ఖుషీకి కారణం. ప్రేమ జంటల చిరు కానుకలుగా గులాబీ పువ్వులు, చాక్‌లేట్‌లు, షేక్‌హాండ్‌లు.. ఒకటేమిటి ప్రేమైకజీవుల కోలాహలం అంతా ఇంతా కాదు. ప్రపంచ వ్యాప్తంగా అలా అలా ప్రవర్ధమానమవుతూ వాలెంటైన్స్'డే' ప్రాచుర్యం పొందింది. 'చిరునవ్వుల వరమిస్తావా.. చితి నుంచి లేచొస్తాను.. మరుజన్మకు కరుణిస్తావా.. ఈ క్షణమే మరణిస్తాను..!' లాంటి ప్రేమ కవితలు అతిశయాన్ని మేళవించుకుని ఉంటే.. 'కమ్మనీ ఈ ప్రేమలేఖనే రాసింది హృదయమే.. ప్రియతమా నీవచట కుశలమా నేనిచట కుశలమే.. ఊహలన్ని పాటలే కనుల తోటలో.. తొలి కలల కవితలే మాట మాటలో..' అంటూ ప్రేమ గొప్ప ఉపశమనం కలిగిస్తుందని చెప్పడం.. ఏదేమైనా ప్రేమ చాలా గొప్పది. ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా దీనిపైనే ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం..

**-ప్రేమికుల రోజు ఎలా వచ్చిందంటే..**

వాలెంటైన్ ఎవరు..? వాలెంటైన్ అనే ఒక ప్రవక్త ప్రేమికుల రోజు పుట్టడానికి ఆద్యుడు. క్రీస్తుపూర్వం 270లో రోమ్ దేశంలో జీవించిన వాలెంటైన్ యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం చేసేవాడు. దీంతో యువతలో వాలెంటైన్ పట్ల క్రేజ్ పెరిగింది. అదే సమయంలో రోమ్‌ను పాలిస్తున్న చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలెంటైన్ అభిమానిగా మారడంతో చక్రవర్తికి భయం పట్టుకుంది. దీంతో యువతకు ప్రేమ సందేశాలిచ్చి తప్పుడు దోవ చూపిస్తున్నాడన్న నెపంతో వాలెంటైన్‌కు మరణశిక్ష విధించి ఫిబ్రవరి 14న ఉరి తీయించాడు. ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి పోప్ గెలాసియన్స్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల రోజుగా ప్రకటించారు. అప్పటినుంచి ఖండాంతరాలను దాటుకుని ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు పండుగగా జరుపుకునేలా ప్రేమికుల దినోత్సవం విస్తరించింది. ఈ రోజును ఒక్కో దేశంలో ఒక్కోలా జరుపుకొంటారు. ప్రేమంటే ఇచ్చిపుచ్చుకోవడం.. ఒకరిపట్ల ఒకరికి ఉండే నమ్మకం.. ఇలా ఎన్నో భావనలు.. స్వేచ్ఛగా.. స్వచ్ఛంగా.. తమకోసమే అన్న ఫీలింగ్.. అయితే అందరి మధ్య ప్రేమ ఇలాగే ఉందా? అంటే లేదనే చెప్పాలి. ప్రేమ ప్రేమనే కోరుకోవాలి. కానీ నేటి ప్రేమలు తామరాకుపై నీటిబొట్టులా ఉంటున్నాయి. కులమతాల అంతరాలు ప్రేమికులకు ఉచ్చు బిగిస్తున్నాయి. కులదురహంకార హత్యలు పెచ్చుమీరుతున్నాయి. కన్నబిడ్డల్ని సైతం పొట్టన పెట్టుకునేంతగా కసాయితనాన్ని నూరిపోస్తున్న పరిస్థితులు. ఈ అంతరాల కంచెల్ని తొలగించినప్పుడే నిజమైన ప్రేమ వర్ధిల్లుతుంది. ఇది ఇలా ఉంటే మరో వైపు కార్పొరేట్ శక్తులు ప్రేమను వ్యాపార సరుకుగా మార్చేస్తున్నారు. తమ ఉనికిని పెంచుకోవాలని తాపత్రయపడే రాజకీయ నాయకులు.. కుహనా సంస్థలు.. ప్రేమకు ఆటంకంగాను తయారవుతునాన్నయి. ఈసారి మరింత హేయంగా వాలెంటైన్స్ డేని 'కౌ హగ్ డే'గా జరపాలని కేంద్రం పిలుపునివ్వడం పై పరిస్థితులకు అద్దంపడుతోంది. అయితే ప్రజల నుంచి నిరసన వెల్లువెత్తడంతో రెండు రోజుల తర్వాత ఆ పిలుపును ఉపసంహరించుకున్నారు. ఈ తరహా పద్ధతులు సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడతాయనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సి ఉంది.

**-సమాజాభ్యున్నతికి..**

ప్రేమ.. ప్రాణి పుట్టినప్పటి నుంచి ఉంది. అది లేకపోతే మానవాళి మనుగడ ఉండేది కాదు. ఇది ఏ ఒక్కరోజుకో పరిమితమయ్యేదీ కాదు. నిరంతరం మన ఉచ్ఛ్వాస నిశ్వాసల్లా ఉంటుంది. అయితే అది నిజమైనదై ఉండాలి. సమాజాభ్యున్నతికీ, సహ వ్యక్తికీ ఉపయోగపడేదే నిజమైన ప్రేమ. కారల్ మార్క్స్-జెన్నీలది ప్రేమ వివాహమే. జెన్నీది ఆర్థికంగా ఉన్నతమైన కుటుంబం. అయినా తాము నమ్మిన సిద్ధాంతం కోసం, ఈ సమాజాభ్యున్నతి కోసం తమ జీవితాల్ని అంకితం చేశారు. ఎన్నో కష్టనష్టాలను భరించారు. నిర్బంధ జీవితాన్ని అనుభవించారు. దుర్భర పరిస్థితుల్లో బిడ్డలను కోల్పోయారు. అయినా వారి ఆశయాన్ని వదులుకోలేదు. వారి మధ్య ప్రేమ ఏ నిర్బంధానికీ లొంగలేదు. ఏ కాఠిన్యానికీ కుంగలేదు. జీవితం చివరి వరకూ సమాజాభ్యున్నతికే పాటుపడ్డారు వారిద్దరూ. అలాంటి ప్రేమ వారికి మాత్రమేకాక సమాజానికీ ఉపకరిస్తుంది. పటిష్టమైన కుటుంబవ్యవస్థ నెలకొంటుంది.

**-ప్రేమా..? ఆకర్షణా..?**

తెలిసీ తెలియని వయసు.. బాధ్యతా రహిత్యమైన పెంపకం.. నిర్లక్ష్యపు ప్రవర్తన.. ఇవన్నీ యువతను పక్కదారి పట్టిస్తున్నాయి. వారి ఆలోచనా విధానమే సరిగా ఉండని పరిస్థితి. వారికి మార్గ నిర్దేశం చూపించే వారుండరు. అలాంటప్పుడే ఆకర్షణను ప్రేమగా భావిస్తారు. అంతర్జాల మాయలో పడతారు. మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉంటుంది. అయినా వారు చేసేది కరెక్టే అని గట్టిగా నమ్ముతారు. యువత బలహీనతను కొన్ని నిరోధక శక్తులు వినిమయ వస్తువుగా ఉపయోగించుకుంటున్నాయి. స్వార్థంతో కూడుకున్న ప్రేమ అనే భావన వారి జీవితంలో హాలాహలమై.. దావానలమై.. జీవితాన్నే నాశనం చేస్తోంది. ఇది ప్రమాద సంకేతం. జుగుప్సాకర, వికృత చిత్రాలను వెదజల్లుతున్న అంతర్జాల మాయాజాల ప్రభావం నుండి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. బంధనాల చదువులు.. కట్టి పడేసే కట్టుబాట్లు.. ఆకర్షించే డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్స్ వినియోగం యువత సంకల్పాలకు సంకెళ్ళు వేస్తున్నాయి. వారి శక్తిని, యుక్తిని నిర్వీర్యం చేస్తున్నాయి. వారి ఆలోచనా సరళి అనంతం.. దానికి హద్దులు పెట్టి, సంకట స్థితిలో వదిలేయక సరైన మార్గ నిర్దేశం చేస్తే సమాజాభివృద్ధి జరుగుతుంది. బాల్యం నుంచి పిల్లలకు నైతిక,



సామాజిక విలువలు నేర్పించాలి. దానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర వహించాల్సి ఉంటుంది. అప్పుడే మానవ విలువల పట్ల అవగాహన ఉంటుంది.

**-పరిమితితో.. పరిణతి లేమితో..**

ఆర్థిక పరిస్థితులో, అభివృద్ధి అనే భావనో మొత్తానికి ఉమ్మడి కుటుంబ స్థాయి పరిమిత కుటుంబాలకు చేరింది. చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అనుకుంటారుగానీ, పరిణతి లేమితో తీసుకునే నిర్ణయాలతో పరిస్థితులే మారిపోతున్నాయి. ఒకరినొకరు అర్థం చేసుకునే ఓర్పు నశిస్తుంది. తొందరపాటు పెళ్ళిళ్ళు, బాధ్యత లేని పిల్లల పెంపకం అనేక అనర్థాలకు దారితీస్తున్నాయి. ప్రేమ.. పెళ్ళి.. విడిపోవడం సాధారణ విషయంగా మారిపోయింది. అదేమంటే దానికి స్వేచ్ఛ అనే నేమ్‌ప్లేట్ తగిలించి, చేతులు దులుపుకుంటున్నారు. పెళ్ళి ఎంత ఈజీగా చేసుకుంటున్నారో అంతే త్వరగా విడిపోతున్న జంటలను నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. ఇది వారి పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల భవిష్యత్తు దుర్భరంగా మారుతుంది. ఇదంతా పరిణతి లేకపోవడం, పరిస్థితుల్ని ఎదుర్కోగలిగే ఆత్మస్థైర్యం లేకపోవడం వల్లనే జరుగుతుంది.

**-స్వార్థపూరితంగా..**

అదే ఆకర్షణతో, ఎలాంటి ఆలోచన లేకుండా, తమ స్వార్థం కోసం వినియోగించుకునే వాళ్లూ ఉన్నారు. అలాంటివాళ్లు వాళ్ళను వాళ్ళు మోసం చేసుకోవడమే కానీ, దాని వలన వారు సాధించేదేమీ ఉండదు. నైతిక విలువలకు తిలోదకాలిస్తారు. స్వలాభాపేక్షతో అనేక చిక్కుల్ని ఎదుర్కొంటారు. సృష్టిలో ప్రేమ ఒక్కటే తనకు మాత్రమే చెందినదిగా ఉంటుంది. మన మనసులోంచి పుడుతుంది. కాబట్టి దానిని ఇచ్చే హక్కే మనకు ఉంటుంది. బలవంతంగా.. ఉన్మాదంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే వికటిస్తుంది. అది అసలు ప్రేమే కాదు.

